
లోకేశ్వరం : పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న లోలం శ్యాంసుందర్


ముథోల్ : ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కుభీర్ : గిరిజన తండాలో మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

- ముథోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి
- తానూర్‌లో భారీ రోడ్‌షో
- బీఆర్ఎస్‌లో చేరికలు
- గ్రామగ్రామాన ప్రచారం ముమ్మరం

తానూర్, నవంబర్ 18 : ఎన్నికల్లో తనను ఆదరించండి. అందుబాటులో ఉండి అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ముథోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నంద్‌గావ్, సింగన్‌గావ్, దాగాం, హిప్నెల్లితండ, హిప్నెల్లి, దౌల్తాబాద్, ఖర్బాల, జౌలా(బీ), తొండాల, హంగిర్గా, ఎల్వి, తానూర్ గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీ జెండానే నిరుపేదలకు అండగా నిలిచిందన్నారు. మరోసారి తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎలాంటి గ్యారెంటీలు లేని కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజలు గుర్తొచ్చారా అని ప్రశ్నించారు. సర్పంచ్‌లు అబ్దుల్‌గనీ,బాలాజీ, శ్యామ్‌రావు, తాన్‌సింగ్, శివరాత్రే ఆనంద్, హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్‌రావుపటేల్, బీఆర్ఎస మండల అధ్యక్షుడు పోతారెడ్డి, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావు, నాయకులు చంద్రకాంత్‌యాదవ్, గోవింద్‌పటేల్, చంద్రశేఖర్, కైలాస్, దార్మోడ్ రాములు, భూమారెడ్డి, భగవాన్ పవార్, బండారే పోశెట్టి, భీంపవార్, మౌలాఖాన్, లస్మన్న, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ, ముథోల్ అసెంబ్లీ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పురాణం సతీశ్‌కుమార్

**బీఆర్ఎస్‌లో చేరిన యువకులు**

భైంసాటౌన్, నవంబర్ 18 : మండలంలోని సుంక్లి గ్రామానికి చెందిన ఛత్రపతి యూత్ సభ్యులు, లోకేశ్వరం మండలం రాజురా గ్రామా నికి చెందిన సీనియర్ బీజేపీ కార్యకర్తలు శుక్ర వారం రాత్రి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సుంక్లి గ్రామానికి చెందిన చత్రపతి యూత్ సభ్యులు ఆది గణేశ్, పల్సి ముత్యం, ఈర్ల రాహుల్, ఈర్ల తేజ, నరేశ్, రాము, ముత్యం, రాకేశ్, ఆది రాకేశ్, అశోక్, సురేశ్, సీహెచ్. అశోక్, జైరాం, భూమేశ్, మహేశ్, లోకేశ్వరం మండలం రాజురా గ్రామానికి చెందిన లోలం చిన్నయ్య, అయిటి లింగయ్య, అయిటి చిన్నయ్య, భోజన్న, అనిల్, దేవన్న, జీ లింగయ్య, దామోదర్, రమణ, నర్సింగ్‌రావు, భీం రావు, చదల రాజన్న, తోట భాస్కర్, సాయినాథ్, తదితరులు రాజురా సర్పంచ్ ముత్తాగౌడ్, ఎంపీటీసీ సాయారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వాలేగాం గ్రామంలో మండల బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ జడ్పీటీసీ సూర్యంరెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, ఎంపీటీసీ మాణిక్, నాయకులు పోతన్న పాల్గొన్నారు.

**లోకేశ్వరంలో..**

లోకేశ్వరం, నవంబర్, 18 : లోకేశ్వరం మండలం హద్‌గాం బీజేపీ కార్యకర్తలు సురేపోల్ల రమేశ్, బెల్లిడిగా రవి, కాలేరు గంగాధర్, చొప్పదండి నాగభూషణ్, బర్కుంట భోజన్నతోసహా దాదాపు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, పీఏ సీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, స్థానిక సర్పంచ్ సరస్వతి భీంరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్ రావు పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ధార్వాడి కపిల్, కోఆప్షన్ సభ్యులు ప్రకాశ్ పటేల్, నాయకులు బండి ప్రశాంత్, కదం దిలీప్, భీంరావు పటేల్, గంగాధర్ పాల్గొన్నారు.

**ప్రతి ఓటరును కలవండి..**

కుంటాల, నవంబర్ 18 : ముథోల్ ఎమ్మెల్యేగా మరోసారి విఠల్ రెడ్డిని గెలిపించాలని ముథోల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రచార సరళిపై దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధిని వివరించి ఓటును అభ్యర్థిం చాలని కోరారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ దత్తు, రాజేశ్వర్, జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దశరథ్, పార్టీ సీనియర్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు అశోక్ రెడ్డి, శంకర్ గౌడ్, రమణా గౌడ్, వెంకటేశ్, హైమద్ పాషా, దాసరి కిషన్, మధు, మల్లేశ్ గౌడ్, ఖదీర్, పురుషోత్తం, రజనీ కాంత్, గోనె గజ్జారాం, సబ్బిడి రాకేశ్, తాటి మహేశ్, గజేందర్, శ్రీకర్ రెడ్డి, అహ్మద్, రాజు, జుట్టు మహేందర్, సదాశివ్ పటేల్, చంద్రకాంత్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


భైంసాటౌన్ : బీఆర్ఎస్‌లో చేరిన లోకేశ్వరం మండలం రాజురా యువకులు

కుంటాల, నవంబర్ 18 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. పదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి మరోసారి ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మండల కేంద్రంలో ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు మండల కన్వీనర్ పడకంటి దత్తు ఇతర సీనియర్ నాయకుల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేశ్, అశోక్ రెడ్డి, జుట్టు మహేంధర్, డీ. వెంకటేశ్, సట్ల గజ్జారాం, తదితరులు ఉన్నారు.

**భైంసాలో..**

భైంసా, నవంబర్ 18 : భైంసాలోని సిద్దార్థ నగర్, భట్టిగల్లీలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి విఠల్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు గంగాధర్, సాయినాథ్, భోజారాం, సూరి, కాండ్లి సాయినాథ్, నరేందర్, తదితరులు ఉన్నారు.

**ముథోల్‌లో..**

ముథోల్, నవంబర్ 18 : మండల కేంద్రంలోని బొగడవాడ కట్టు, ముక్తాదేవి నగర్‌తో పాటు ఆయా కాలనీల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, మాజీ సర్పంచ్ అనిల్, గోపి పటేల్, రమాకాంత్, కేర్బా, ఎంపీటీసీ శీను గౌడ్, మనోరంజన్, రవీంవర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**కుభీర్‌లో..**

కుభీర్, నవంబర్ 18 : మండలంలోని సిర్పెల్లి, సిర్పెల్లి గిరిజన తండాలలో శనివారం మండల బీఆర్ఎస్ నాయకుడు రాజాసింగ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డిని మూడో సారి ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. పలువురు ఆయా పార్టీలకు చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**టాక్లిలో..**

బాసర, నవంబర్ 18 : టాక్లి గ్రామంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటు అభ్యర్థించారు.


బాసర : టాక్లీలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కుంటాల : బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన కార్యకర్తలు

# పార్లమెంట్ ఘటనతోనే ప్రాణం తీసుకున్నడు..

కుంటాల, నవంబర్, 18: మాది కుంటాల మండలం దౌనెల్లి గ్రామం. మా అల్లుడు శైలేందర్ తెలంగాణ రాష్ట్రం ప్రాణాలు అర్పించిండు. నాడు పార్లమెంట్‌లో కాంగ్రెస్ నాయకుడు లగడపాటి పెప్పర్ స్ప్రే ఘటనతోనే మా అల్లుడు మనస్తాపానికి గురైండు. నా బిడ్డ, మనవరాళ్లు ఇంటి పెద్దను కోల్పోయిన్రు. కాంగ్రెసోళ్లు చెయ్యవట్టే నాడు చాలా మంది గిట్ల ప్రాణం తీసుకున్నరు. ఇయ్యాల వాళ్ల బలిదానాలు, నాడు ఉద్యమ సారథిగా కేసీఆర్ పోరాటంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు ఒప్పుకున్నది. రాష్ట్రం వచ్చిన తర్వాత నా బిడ్డకు ప్రభుత్వం ఉద్యోగం ఈ ప్రభుత్వం ఇచ్చింది. దీన్ని మేము ఎప్పటికీ మరిచిపోం. మొన్న కాంగ్రెస్ నాయకుడు చిదంబరం తెలంగాణ అమరులను అవమాన పరిచినట్లు మాట్లాడిండు. వారి ప్రాణాలకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకోదని చెప్పిండు. దీన్ని మేము అవమానంగా భావిస్తున్నాం. వెంటనే కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలె.

**-రాజు, జ్యోతి,**

**తెలంగాణ అమరవీరుడు శైలేందర్ కుటుంబ సభ్యులు**


అమరవీరుని కుటుంబ సభ్యులు

## గేదె మృతి

భైంసా, నవంబర్ 18 : భైంసా పట్టణంలోని సిద్దార్థ నగర్‌కు చెందిన శ్రీ చరణ్ కాంబ్లే అనే రైతుకు చెందిన గేదె శనివారం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మేత మేయడానికి వెళ్లిన సమయంలో చెరువు కట్ట పక్కన గల విద్యుత్ వైర్లకు తగిలి గేదె మృతి చెందింది. సుమారు దీని విలువ రూ. లక్ష వరకు ఉంటుంది.